సాక్షి
పెద్దపల్లి

బుధవారం। 31। మే। 2023



అడ్రియాలకు మంచి భవిష్యత్

ఆర్జీ–3 పరిధిలోని అడ్రియాల గనికి రానున్న రోజుల్లో మంచి భవిష్యత్ ఉందని సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్వీకే శ్రీనివాస్ అన్నారు. 8లో



అంతర్గాం భూములకు రెక్కలు

అంతర్గాంలో పారిశ్రామిక ప్రగతికి అడుగులు పడుతున్న తరుణంలో భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. 8లో

గరిష్ఠం/కనిష్ఠం
39.0/28.0

వాతావరణం

వాతావరణం ఉదయం పొడిగా ఉంటుంది. మధ్యాహ్నం ఎండవేడిమి పెరుగుతుంది. సాయంత్రం మేఘావృతమవుతుంది.

న్యూస్‌రీల్

పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా జడల సురేందర్



ఎమ్మెల్యేను కలిసిన నూతన పాలకవర్గం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా జడల సురేందర్‌ను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. వైస్ చైర్మన్‌గా ఐరెడ్డి వెంకటరెడ్డి, డైరెక్టర్లుగా కుంభం సంతోష్, ఎండీ.అజ్గర్, వునుకొండ సరస్వతి, బండి సతీశ్, సలేంద్ర రాములు, బుద్దె కుమారస్వామి, ఇనుగాల తిరుపతిరెడ్డి, ముద్దమల్ల రమేశ్, అమ్ముల భిక్షపతి, గంట శ్రీనివాస్, మొగుసాల సరోత్తం రెడ్డి, ఎం.కృష్ణమూర్తికి అవకాశం దక్కింది. వీరితోపాటు పాత్కపల్లి సింగిల్‌విండ్ చైర్మన్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి, వ్యవసాయశాఖ ఏడీఏ, పెద్దపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సభ్యులుగా వ్యవహరించనున్నారు.

పాత 'కాపు'లకే మరో అవకాశం..

పాలకమండలిలో పాత కాపులకే మరోసారి అవకాశం కల్పిస్తూ ఎమ్మెల్యే దాసరి నిర్ణయం తీసుకున్నారు. గత పాలకమండలిలోనే జడల సురేందర్‌కు చైర్మన్‌గా అవకాశం దక్కాల్సి ఉండగా.. ఎస్టీకి రిజర్వు కావడంతో గోపయ్యపల్లికి చెందిన శంకర్‌నాయక్‌ను వరించింది. ఆ కమిటీలో సురేందర్‌ను వైస్ చైర్మన్‌గా నియమించారు. అలాగే డైరెక్టర్లుగా ఉన్న సరోత్తం రెడ్డి, కుంభం సంతోష్, కృష్ణమూర్తి, రాములు, సరస్వతికి మరోసారి డైరెక్టర్లుగా అవకాశం కల్పించారు. బీఆర్ఎస్ ఓదెల అధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డికి వైస్‌చైర్మన్ పదవిని కట్టబెట్టారు. ఉత్తర్వులు అందుకున్న పాలకవర్గం సభ్యులు ఎమ్మెల్యే దాసరిని కలిశారు.

3నుంచి గోదావరి మహాహారతి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

మంథని: ఏటా నిర్వహించే గోదావరి మహాహారతి కార్యక్రమాన్ని ఈ ఏడాది వచ్చే నెల మూడో తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లు కార్యక్రమ రాష్ట్ర కో–ఆర్డినేటర్ ...

రాగినేడు పీహెచ్‌సీలో కేంద్ర బృందం



సిబ్బందితో మాట్లాడుతున్న కేంద్రబృంద సభ్యులు

పెద్దపల్లిరూరల్: ఆరోగ్య కేంద్రానికి వస్తున్న రోగులకు సేవలెలా అందుతున్నాయ్..? ...

రేపు జాబ్‌మేళా

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణ కాలనీలోని శ్రీశారద ఐటీఐలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ... వివరాలకు 81 25307779, 9515635929, 8341670834లో సంప్రదించాలని పేర్కొన్నారు.



ఈ ఫొటోలోని రైతు గుండా రాజు. మంథని పరిధి బోయిన్‌పేట. ఐదెకరాలు కౌలుకు తీసుకుని వరి సాగు చేసాడు. 25 రోజుల క్రితం స్థానిక మార్కెట్ యార్డుకు ధాన్యం తీసుకొచ్చాడు. ఇటీవలి వర్షానికి ఒకసారి.. తాజాగా మరోసారి ధాన్యం తడిసిపోయింది. పంట వేసినప్పటి నుంచి చేతికొచ్చేవరకూ కష్టం అనిపించలేదని.. పంట అమ్ముకునేందుకు మాత్రం పడుతున్న గోస వేదనకు గురిచేస్తోందని వాపోయాడు.



ఈ ఫొటోలోని మహిళా రైతు పీక చంద్రమ్మ. మూడెకరాలు వరి సాగు చేసింది. వచ్చిన పంటను మార్కెట్‌కు తీసుకొచ్చింది. 25 రోజులుగా కాంటా పెట్టడం లేదు. రాత్రి వర్షం వచ్చి ధాన్యం పూర్తిగా తడిసిపోయింది.



జూలపల్లి: వర్షానికి కొట్టుకుపోయిన ధాన్యం

మళ్లీ ముంచిన వాన

కొనుగోలు కేంద్రాల్లో కొట్టుకుపోయిన ధాన్యం

- మంథని డివిజన్ రైతులకు భారీ నష్టం
- రామగుండంలో తడిసిన ధాన్యం
- ఓదెలలో విరిగిపడిన విద్యుత్ స్తంభాలు
- జూలపల్లి, ఎలిగేడులో ఈదురుగాలులు



మంథనిలో వర్షపు నీళ్లలో ధాన్యం



మంథని మార్కెట్‌లో కొట్టుకుపోతున్న ధాన్యం

మంథని: అకాలవర్షం అన్నదాతలను మరోసారి ముంచింది. రబీ సీజన్‌లో నాలుగుసార్లు గాలివాన బీభత్సం సృష్టించి రైతులకు తీవ్ర కలిగించిన వాన.. మంగళవారం వేకువజామున గాలివానతో కూడిన వర్షానికి మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొట్టుకుపోయింది. కేంద్రాలు చెరువులను తలపించాయి. కళ్లముందే ధాన్యం కొట్టుకుపోతుండడంతో అన్నదాతలు గుండెలు బాదుకున్నారు. పంటను కాపాడుకునేందుకు నానా తంటాలు పడ్డారు. మంథని మార్కెట్‌తోపాటు డివిజన్‌లోని కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన ముప్పై వేల క్వింటాళ్ల ధాన్యం బస్తాలు.. సుమారు రెండు లక్షల క్వింటాళ్ల ధాన్యం వర్షానికి తడిసిపోయినట్లు తెలుస్తోంది.

భారీ వర్షానికి తడిసి ముద్దయిన ధాన్యం

రామగుండం: మంగళవారం వేకువజామున కురిసిన భారీ వర్షానికి అంతర్గాం మండల పరిధిలో కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయింది. వందలాది ధాన్యం బస్తాలు తడిచిపోయాయి. కేంద్రాలు బురదగా మారడంతో రైతులు టార్పాలిన్లు కప్పలేకపోయారు.

అన్నదాత ఆగమాగం

జూలపల్లి: అకాలవర్షం అన్నదాతలను మరోసారి ఆగం చేసింది. కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం కొట్టుకుపోయింది. ఇప్పటికే కొనుగోలు కేంద్రాల్లో సకాలంలో కొనుగోళ్లు చేపట్టకపోవడంతో ... అకాల వర్షం ముంచింది.

ఎలిగేడులో..

ఎలిగేడు: మండలంలో కురిసిన వర్షానికి ధాన్యం తడిసింది. ...



ధర్నా చేస్తున్న రైతులు, కాంగ్రెస్ నాయకులు

అన్నదాతల ఆందోళన

ధాన్యాన్ని వెంటవెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ మంథని – పెద్దపల్లి ప్రధాన రహదారిపై రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ... కలెక్టర్ వచ్చి తమకు సమాధానం చెప్పాలని రైతులు డిమాండ్ చేశారు. ... తదితరులు ఉన్నారు.



25రోజులుగా పడిగాపులు

రెండెకరాల్లో వరి సాగు చేయగా వచ్చిన పంటను 25 రోజుల క్రితం కొనుగోలు కేంద్రంలో పోశాను. తేమశాతం వచ్చినా తూకం వేయడం లేదుఉ. ఇప్పుడు ధాన్యం అకాల వర్షంతో తడిసింది. సాగు చేయడంకంటే అమ్ముకునుడే గోసవుతోంది.

– ఆరుముళ్ల మల్లేశ్, రైతు, ఎల్లంపల్లి

అధికారులు విఫలం

కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనడంలో ప్రభుత్వ అధికారులు విఫలమయ్యారు. సీజన్ ప్రారంభంనుంచే దర్యాలు తీసుకోవాల్సింది పోయి.. తూకం వేయడంలో జాప్యం చేయడంతో అకాల వర్షానికి ధాన్యం తడిసిపోతోంది.

– గోలివాడ నర్సయ్య, రైతు, ఎల్లంపల్లి



మతోన్మాద శక్తులను అడ్డుకుంటాం



మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

గోదావరిఖని: దేశంలోని మతోన్మాదశక్తులను అడ్డుకుంటామని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. ...

కార్మికుల హక్కుల సాధనకు కృషి



పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ముత్యంరావు, నాయకులు

సుల్తానాబాద్: కార్మికుల హక్కుల సాధనకు సీఐటీయూ కృషి చేస్తుందని ...

కార్మికుల ఐక్యతే లక్ష్యం

పెద్దపల్లిరూరల్: జిల్లాకేంద్రంలోని యూనియన్ కార్యాలయం ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ...

అధికారుల కనుసన్నల్లోనే ధాన్యంలో కోతలు

- ధాన్యం కొనుగోళ్లపై కాంగ్రెస్ ఆందోళన
- పాల్గొన్న పీసీసీ ఉపాధ్యక్షుడు విజయరమణారావు
- తోపులాటలో పార్టీ మండల అధ్యక్షుడికి గాయాలు
- రహదారిపై ఉద్రిక్తత.. సర్దిచెప్పిన సీఐ ఇంద్రసేనారెడ్డి



రాజీవ్ రహదారిపై రాస్తారోకో చేస్తున్న పీసీసీ ఉపాధ్యక్షుడు విజయ రమణారావు

సుల్తానాబాద్: అధికారుల కనుసన్నల్లోనే ధాన్యం కోత పెడుతున్నారని పేర్కొంటూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ వద్ద రాజీవ్‌రహదారిపై మంగళవారం ఆందోళనకు దిగారు. ...



గాయాలు చూపుతున్న పార్టీ మండల అధ్యక్షుడు చిలుక సతీశ్

కేసీఆర్ సర్కార్‌కు రైతు ఉసురు తగులుద్ది



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

- మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి
- కలెక్టరేట్ ఎదుట బీజేపీ ధర్నా

పెద్దపల్లిరూరల్: ఎద్దు ఏడ్చిన ఎవుసం.. రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడ్డట్టు చరిత్రలో లేదని, ... కలెక్టర్ సంగీతను కలిసి కేంద్రాల్లో, మిల్లుల వద్ద రైతులు పడుతున్న ఇబ్బందులను వివరించారు. ...

- రైతు దినోత్సవం ఘనంగా జరపాలి
- కలెక్టర్ సంగీత

దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేద్దాం



మాట్లాడుతున్న కలెక్టర్ సంగీత

పెద్దపల్లిరూరల్: జిల్లాలో రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సంగీత ఆదేశించారు. ...

జాబ్‌మేళా వినియోగించుకోవాలి



జాబ్‌మేళా పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దాసరి

సాక్షి, పెద్దపల్లి: నిరుద్యోగ యువతకు వచ్చే నెల 4న జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని, సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. ...

క్లుప్తంగా

రెండోరోజు విశేష పూజలు



ఆలయంలో అన్నదానం

రామగుండం: అబాది రామగుండంలోని శ్రీకాశీవిశ్వేశ్వరాలయంలో ధ్వజస్తంభ స్థిర ప్రతిష్ఠాపన, శిఖర సంప్రోక్షణ వేడుకలు మంగళవారం రెండో రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో వేకువ జాము నుంచి నిత్యపూజా అభిషేకం, హోమాదులు, జలాధివాసం తదితర పూజల క్రతువును పూర్తి చేశారు. అనంతరం భక్తులను తీర్థప్రసాద వితరణ, అన్నదానం చేశారు. కాగా చివరిరోజు బుధవారం ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన, శిఖర సంప్రోక్షణ క్రతువులతో వేడుకలు ముగియనున్నాయని ఆలయ కమిటీ పేర్కొంది.

సెల్‌ఫోన్ అప్పగింత



రవితేజకు ఫోన్ అప్పగిస్తున్న ఎస్సై వెంకటేశ్

పాలకుర్తి(రామగుండం): మండలంలోని కుక్కలగూడూర్ గ్రామానికి చెందిన బొమ్మ గాని రవితేజ పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి మంగళవారం బసంత్‌నగర్ ఎస్సై వెంకటేశ్ బాధితుడికి అందజేశారు. ఇటీవల రవితేజ తన ఫోన్ ఎక్కడో పోగొట్టుకుని బసంత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు ఫోన్ వివరాలను సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసి గుర్తించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, ఎవరైనా సెల్‌ఫోన్‌ను పోగొట్టుకుంటే సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని, తద్వారా వారి మొబైల్‌ను తిరిగి పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

సమరశీల పోరాటాల్లో సీఐటీయూ కీలకపాత్ర



వేడుకల్లో నాయకులు

గోదావరిఖని(రామగుండం): సమరశీల పోరాటాల్లో సీఐటీయూ కీలకపాత్ర పోషిస్తోందని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక శ్రామిక భవన్‌లో యూనియన్ 53వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జెండా ఎగురవేసి ర్యాలీ నిర్వహించారు. దేశంలోని ఉద్యోగ, కార్మిక సంఘాలన్నింటినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి పాలకవర్గాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించిన ఘనత తమ యూనియన్‌కే ఉందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ విధానాల మూలంగా కార్మికులు, రైతులు, కూలీలు, శ్రామికులు తీవ్ర అసంతృప్తి, ఆగ్రహంతో ఉన్నారన్నారు. కార్యక్రమంలో మేదరి సారయ్య, ఉల్లి మొగిలి, వి.నాగమణి, అసరి మహేష్, సీహెచ్.వేణుగోపాల్‌రెడ్డి, ఆరెపల్లి రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

నేడు సదరం స్లాట్ బుకింగ్స్

పెద్దపల్లిరూరల్: దివ్యాంగుల నిర్ధారణ పరీక్షల కోసం ఈనెల 31న మీసేవా కేంద్రాల్లో స్లాట్ బుకింగ్ చేసుకోవాలని డీఆర్‌డీఓ శ్రీధర్ సూచించారు. శారీరక వైకల్యం ఉన్నవారు జూన్ 1, తిరిగి 15 తేదీల్లో నిర్వహించే క్యాంపునకు స్లాట్ బుక్ చేసుకోవాలని తెలిపారు. అలాగే దృష్టిలోపం ఉన్నవారు జూన్ 8, మానసిక వైకల్యం, బుద్ధిమాంద్యం ఉన్నవారు జూన్14, వినికిడిలోపం ఉన్నవారు జూన్ 22 నాటి శిబిరాలకు స్లాట్ బుక్ చేసుకోవాలని పేర్కొన్నారు. శిబిరానికి వచ్చేవారు దివ్యాంగుల రోేదుతో పాటు వికలాంగత్వ పరీక్ష కాపీ, ఆధార్‌కార్డు జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో, వ్యక్తిగత మెడికల్ రిపోర్టులను వెంట తెచ్చుకోవాలని సూచించారు.

అంతర్గాంలో భూముల ధరలకు రెక్కలు

- కొనుగోలుకు తరలివస్తున్న రియల్టర్లు
- పదేళ్లలోనే ఊహించని పెరుగుదల



ఈయన సింగం జనార్దన్‌గౌడ్. ఆరేళ్ల క్రితం అంతర్గాంలో గుంటకు రూ.60 వేల చొప్పున 12 గుంటల భూమి కొనుగోలు చేశాడు. ఏడాది తర్వాత అంతర్గాం మండల కేంద్రంగా మారింది. ప్రభుత్వ కార్యాలయాలు మండల కేంద్రానికి రావడంతో ఈయన స్థలానికి ఊహించని డిమాండ్ వచ్చింది. ప్రస్తుతం గుంటకు రూ.6 లక్షలకు పైగా పలుకుతోంది.



అంతర్గాం మండల కేంద్రం



ఈయన అప్పాల రాజేందర్. ము ర్మూర్ గ్రామం. ఎల్లంపల్లి ప్రాజెక్టు ముంపు కింద ఇల్లు కోల్పోవడంతో 2010లో అంతర్గాం జంక్షన్‌లో రూ.3.70 లక్షలకు మూడు గుంటల స్థలం కొని, రెండు షట్టర్లు నిర్మించి కిరాణం, హార్డ్‌వేర్ షాపు నిర్వహిస్తున్నా డు. అంతర్గాం మండల కేంద్రంగా మా రడం.. గోదావరినదిపై మంచిర్యాల వైపు వెళ్లేందుకు వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు వచ్చాయి. దీంతో గుంట భూమికి రూ.13 లక్షలు పలుకుతోంది.

రామగుండం: అంతర్గాంలో పారిశ్రామిక ప్రగతికి అడుగులు పడుతున్న తరుణంలో భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. 15 ఏళ్లకు ముందు ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణానికి భూసేకరణ సమయంలో అప్పటి ఉమ్మడి రామగుండంలో అంతర్గాంగా ఉన్న అంతర్గాంలో ఎకరా ఖరీదు రూ.30 వేల నుంచి రూ.50 వేలు మాత్రమే. భూసేకరణ సమయంలో ప్రభుత్వం ఎకరాకు రూ.1.60 లక్షలు చెల్లించడంతో రైతులు సంతోషపడ్డారు. ఐదేళ్ల క్రితం అంతర్గాం మండల కేంద్రంగా ఆవిర్భవించడం.. ప్రభుత్వ కార్యాలయాలు రావడం భూముల ధరల పెరుగుదలకు కారణంగా తెలుస్తోంది. సుమారు ఐదేళ్ల క్రితం వరకు ఎకరాకు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలు పలికింది. తాజాగా బ్రాహ్మణపల్లి గ్రామంలో ఎత్తిపోతల పథకంతో సాగునీరందనుందన్న ప్రచారంతో ఎకరాకు రూ.20 లక్షలకు చేరింది.

ఇండస్ట్రియల్ పార్క్, గోదావరినదిపై వంతెన..

అంతర్గాంలో పారిశ్రామిక అడుగులు పడుతున్నాయి. ఇండస్ట్రియల్ పార్కు, గోదావరినదిపై వంతెనతో మంచిర్యాలకు లింకు చేయడంతో భూములకు భారీగా డిమాండ్ ఏర్పడింది. ప్రతిపాదిత బుగ్గ రోడ్డు నుంచి నేరుగా మంచిర్యాలకు నేషనల్/స్టేట్ హైవేగా గుర్తింపు పొందనున్న నేపథ్యంలో ప్రస్తుతం ఎకరాకు రూ.60 లక్షలు పలుకుతోంది. లంబాడితండాలో ఒకప్పుడు ఇంటి స్థలాన్ని రూ.20 వేలకు ఇస్తామంటే ముఖం చాటేసేవారు. రెండు రోజుల క్రితం గుంట భూమికి ఏకంగా రూ.9 లక్షలు పలకడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



మాట్లాడుతున్న కోరుకంటి చందర్

కోల్‌సిటీ: రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉత్సవాల సన్నాహక సమావేశంలో మాట్లాడారు. జూన్ 2 నుంచి జూన్ 22 వరకు ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి కార్యక్రమంలో ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలని తెలిపారు. తొమ్మిదేళ్లలో జరిగిన అభివృద్ధిని సమావేశాల్లో చదివి వినిపించాలని స్పష్టం చేశారు. ప్రగతి ఫొటోలతో ఫ్లెక్సీలు ముద్రించి ముఖ్య కూడళ్లలో ప్రదర్శించాలని సూచించారు. రెండున జాతీయ పతాకావిష్కరణ, అమరవీరులకు నివాళులు, మూడున రైతు దినోత్సవం, 4న సురక్షా దినోత్సవం, 5న విద్యుత్ విజయోత్సవం, 6న పారిశ్రామిక ప్రగతి ఉత్సవం, 7న సాగునీటి దినోత్సవం, 8న ఊరూరా చెరువుల పండుగ, 9న సంక్షేమ సంబురాలు, 10న సుపరిపాలన దినోత్సవం, 11న సాహిత్య దినోత్సవం, 12న తెలంగాణ రన్, 13న మహిళా సంక్షేమ దినోత్సవం, 14న వైద్యారోగ్య దినోత్సవం, 15న పల్లె ప్రగతి దినోత్సవం, 16న పట్టణ ప్రగతి దినోత్సవం, 17న గిరిజనోత్సవం, 18న మంచినీళ్ల పండుగ, 19న హరితోత్సవం, 20న విద్యా దినోత్సవం, 21న ఆధ్యాత్మిక దినోత్సవం, 22న అమరుల సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. మేయర్ బంగి అనిల్ కుమార్ మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలనుప్రతిష్ఠాత్మకంగా తీసుకొని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ సుమన్‌రావు, తహసీల్దార్ జాహెద్ పాషా, డిప్యూటీ కమిషనర్ నారాయణరావు, డీఎంహెచ్‌వో ప్రమోద్ కుమార్, సీఐ చంద్రశేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

చెక్‌డ్యాం పరిశీలించిన జెడ్పీ చైర్మన్



పరిశీలిస్తున్న జెడ్పీ చైర్మన్ పుట్ట మధు

మంథని: మంథని మండలం అడవిసోమన్‌పల్లి సమీపంలో మానేరుపై నిర్మించిన చెక్‌డ్యాంను మంగళవారం జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధు పరిశీలించారు. నియోజకవర్గంలో గోదావరి, మానేరు ప్రవహిస్తున్నా నీటిని ఒడిసిపట్టలేదని, గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా వృథాగా పోయాయని విమర్శించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మానేరునదిపై అనేక చెక్‌డ్యాంలు నిర్మించినట్లు తెలిపారు. చెక్‌డ్యాంలతో భూగర్భజలాలు పెరిగాయన్నారు. ఎంపీపీ కొండ శంకర్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, రైతుబంధు అధ్యక్షుడు ఆకుల కిరణ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్‌గౌడ్, కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్ ఉన్నారు.

వకీల్‌పల్లి గని సందర్శన



గనిలోకి వెళ్తున్న డీఎంఎస్ బిశ్వనాథ్

గోదావరిఖని(రామగుండం): రామగుండం డివిజన్-2 పరిధి వకీల్‌పల్లి గనిని ఎలక్ట్రికల్ డీఎంఎస్ బిశ్వనాథ్ మంగళవారం సందర్శించారు. గనిలో ఎలక్ట్రికల్ పరికరాలు, ఇన్‌స్టలేషన్స్ ప్లాన్ స్టడీ చేసి రక్షణపై తీసుకుంటున్న చర్యల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులతో కలిసి త్రీసీమ్‌లోకి దిగి పని స్థలాలను తనిఖీ చేసి, పలు సూచనలు చేశారు. డీఎంఎస్ వెంట ప్రాజెక్టు అధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఇతర అధికారులున్నారు.

స్వాతంత్ర సమరయోధులుగా గుర్తించాలి



గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న ఉద్యమకారులు

పెద్దపల్లిరూరల్: తెలంగాణ రాష్ట్ర సాధనకు జరిగిన ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి స్వాతంత్ర సమరయోధులకు అందిస్తున్న రీతినే పింఛన్, ఇతర సౌకర్యాలను కల్పించాలని రాష్ట్ర కన్వీనర్ గుండేటి ఐలయ్య, అధ్యక్షుడు శ్రీనివాస్ కోరారు. ఆవిర్భావ దినోత్సవం రోజున ఉద్యమకారులను సత్కరించి ఈ నిర్ణయాన్ని ప్రకటించాలని కోరారు. ఈసందర్భంగా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. నాయకులు రాజేశం, శంకర్, తిరుపతి, చంద్రకళ, లక్ష్మీభారతి పాల్గొన్నారు.

జర్నలిస్టు కుటుంబానికి ఆర్థికసాయం

గోదావరిఖనిటౌన్(రామగుండం): ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన సీనియర్ జర్నలిస్ట్ ఎలిగేటి శంకర్ కుటుంబ సభ్యులకు స్థానిక ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మల్లావఝ్జల వంశీ మంగళవారం ఆర్థికసాయం అందజేశారు. క్లబ్ సభ్యులు సమష్టిగా సేకరించిన రూ.41వేలు శంకర్ భార్య వాణి, కుమారుడు ప్రణయ్‌లకు అందించారు. ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పూదరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దారికాచిన మృత్యువు

- అల్లుడిని ద్విచక్రవాహనంపై ఇంటికి తీసుకొస్తుండగా..
- వేగంగా వచ్చి ఢీకొట్టిన కారు
- ఘటన స్థలంలో మామ. చికిత్స పొందుతూ అల్లుడు మృతి




నర్సింహచారి (ఫైల్) అశోక్ (ఫైల్)

కరీంనగర్‌రూరల్: మృత్యువు దారికాచింది.. మామఅల్లుళ్లను బలితీసుకుంది. అల్లుడి కారు చెడిపోవడంతో.. ఇంటికి తీసుకొచ్చేందుకు మామ ద్విచక్రవాహనంపై వెళ్లగా.. ఇద్దరినీ కారు రూపంలో కబలించింది. రాజీవ్‌రహదారిపై సోమవారం అర్ధరాత్రి తర్వాత రోడ్డు క్రాస్ చేస్తున్న ద్విచక్రవాహనాన్ని వేగంగా వస్తున్న కారు ఢీకొట్టడంతో మామ అక్కడికక్కడే చనిపోగా, అల్లుడు ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మృతిచెందాడు. ఈప్రమాదం రెండు కుటుంబాల్లో విషాదం నింపింది. రూరల్ పోలీసుల కథనం ప్రకారం..

ఇంటికి వెళ్లి వస్తుండగా..

పెద్దపల్లి జిల్లా రాఘవపూర్‌కు చెందిన కనపర్తి అశోక్(32)కు కరీంనగర్‌కు చెందిన సిరికొండ నర్సింహచారి (55) కూతురు రవళితో వివాహమైంది. అశోక్ కరీంనగర్‌లోని తీగలగుట్టపల్లిలో కుటుంబంతో నివాసముంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. సోమవారం కారులో రాఘవపూర్ వెళ్లాడు. అదేరోజు అర్ధరాత్రి ఒంటిగంటకు తిరిగి వస్తుండగా మొగ్దుంపూర్ శివారులో కారు చెడిపోయింది. దీంతో కరీంనగర్‌లో ఉంటున్న మామ నర్సింహచారికి ఫోన్ చేసి చెప్పగా అతడు అల్లుడిని తీసుకొచ్చేందుకు ద్విచక్రవాహనంపై మొగ్దుంపూర్ వెళ్లాడు. తిరిగి వస్తున్న క్రమంలో తీగలగుట్టపల్లి వెళ్లేందుకు గోపాల్‌పూర్ క్రాస్‌రోడ్డు వద్ద వీరు రోడ్డు క్రాస్ చేస్తుండగా కరీంనగర్ నుంచి సుల్తానాబాద్‌కు వేగంగా వెళ్తున్న కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మామ అల్లుళ్లు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న బ్లూకోల్ట్స్ పోలీసులు, కుటుంబసభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన ఇద్దరిని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, అప్పటికే నర్సింహచారి మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. తీవ్రంగా గాయపడిన అశోక్ చికిత్స పొందుతూ మంగళవారం వేకువజామున మృతిచెందాడు. అశోక్ తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సైబర్ క్రైం కేసు నమోదు

జ్యోతినగర్(రామగుండం): క్రెడిట్ కార్డు నుంచి ఖాతాలోకి రూ.20 వేలు మార్చుకోగా అవి ఖాతాలో కనిపించకపోవడంతో బాధితుడి ఫిర్యాదు మేరకు ఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్‌లో సైబర్ క్రైం కేసు నమోదైంది. వివరాలు.. ఎన్టీపీసీ రామగుండం కృష్ణానగర్‌కు చెందిన వర్దే శ్రీను జనవరిలో క్రెడిట్ కార్డు నుంచి తన ఖాతాలోకి డబ్బుల జమ చేసుకునే క్రమంలో అవి ఖాతాలో జమకాలేదు. గూగుల్‌లో సెర్చ్ చేసే సమయంలో క్రెడా యాప్‌నకు సంబంధించిన ఓ వ్యక్తి ఫోన్ ద్వారా వివరాలు తెలుసుకుని డబ్బులు ఖాతాలోకి రావాలంటే పూర్తి వివరాలను సంబంధిత ఫైల్‌లో నమోదు చేసి పంపాలని సూచించాడు. దీంతో శ్రీను కార్డు వివరాలను పంపించడంతో రెండుసార్లు మొత్తం రూ.29,400 తన ఖాతా నుంచి ఇతరుల ఖాతాలోకి వెళ్లడంతో మోసపోయినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు సైబర్ క్రైం కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రెస్‌భవన్‌కు స్థలమివ్వాలని వినతి

పెద్దపల్లిరూరల్: జిల్లా కేంద్రంలో ప్రెస్‌భవన్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని టీయూడబ్ల్యూజే నాయకులు మంగళవారం కలెక్టర్ సంగీత, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి విన్నవించారు. గతంలో పట్టణంలోనే క్లబ్ భవనానికి భూమిపూజ కూడా జరిగిందని, అయితే ఆ స్థలం వివాదంలో ఉన్న కారణంగా పనులు ముందుకు సాగలేదన్నారు. కలెక్టరేట్ సమీపంలో ఉన్న స్థలాన్ని కేటాయించాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు బుర్ర సంపత్‌కుమార్, అశోక్, చంద్రమౌళి, మల్లేశం, విద్యాసాగర్‌రావు, రమేశ్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

బొగ్గుబాయి వార్తలు

అడ్రియాల లాంగ్‌వాల్ గనికి మంచి భవిష్యత్

- డైరెక్టర్ ఎన్‌వీకే శ్రీనివాస్



శంకుస్థాపన చేస్తున్న డైరెక్టర్ శ్రీనివాస్

కమాన్‌పూర్(మంథని): ఆర్జీ-3 పరిధిలోని అడ్రియాల గనికి రానున్న రోజుల్లో మంచి భవిష్యత్ ఉందని సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వీకే శ్రీనివాస్ అన్నారు. అడ్రియాల గనికి వెళ్లే దారిలో బొక్కల వాగుపై సుమారు రూ.6.75 కోట్లతో నిర్మించే నూతన వంతెనకు మంగళవారం భూమిపూజ చేసి మాట్లాడారు. వానాకాలంలో బొక్కలవాగుపై ప్రస్తుతం ఉన్న వంతెన వరదలకు మునిగిపోవడం వల్ల ఉద్యోగులు, కార్మికులకు ఇబ్బందిగా ఉంటుందని, గనికి వచ్చేవారికి ఇబ్బందులు లేకుండా కొత్త వంతెన నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ గడువులోగా నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. టీబీజీకేఎస్ జనరల్ సెక్రెటరీ మిర్యాల రాజిరెడ్డి, ఆర్జీ-3, ఏపీఏ జీఎంలు వెంకటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, అధికారుల సంఘం ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు గౌతం శంకరయ్య, ఏరి యా ఇంజనీరు సీతారామం, ఎస్‌వోటూ జీఎం రఘుపతి, పర్సనల్ డీజీఎం విలాస్ శ్రీనివాస్‌పొద్దార్, ఎస్‌ఓఎం జనార్దన్, ఎస్ఈ సివిల్ పద్మరాజు, పిట్ కార్యదర్శి దాసరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్జీ-3 జీఎంకు సన్మానం



జీఎంను సన్మానిస్తున్న డైరెక్టర్ శ్రీనివాస్

కమాన్‌పూర్(మంథని): ఆర్జీ-3 జీఎం వెంకటేశ్వరరావు బుధవారం ఉద్యోగ విరమణ పొందనున్న సందర్భంగా మంగళవారం డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వీకే శ్రీనివాస్ సన్మానించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంలో జీఎం ఎంతో కృషి చేశారని ప్రశంసించారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ జనరల్ సెక్రెటరీ మిర్యాల రాజిరెడ్డి, ఏపీఏ జీఎం వెంకటేశ్వర్లు, అధికారుల సంఘం ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు గౌతం శంకరయ్య, ఏరియా ఇంజనీరు సీతారామం, ఎస్‌వోటూ జీఎం రఘుపతి, పర్సనల్ డీజీఎం విలాస్ శ్రీనివాస్ పొద్దార్, ఎస్‌ఓఎం జనార్దన్, ఎస్ఈ సివిల్ పద్మరాజు, పిట్ కార్యదర్శి దాసరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

వేతన సవరణలో ఐఎన్‌టీయూసీ కీలక పాత్ర



గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న జనక్‌ప్రసాద్

కమాన్‌పూర్(మంథని): దేశవ్యాప్తంగా బొగ్గు గనుల్లో పని చేస్తున్న మూడు లక్షలకు పైగా కార్మికులకు మెరుగైన వేతన సవరణ చేయడంలో ఐఎన్‌టీయూసీ కీలకపాత్ర పోషించిందని జాతీయ కార్యదర్శి, వేజ్ బోర్డు సభ్యుడు జనక్‌ప్రసాద్ అన్నారు. ఆర్జీ-3 పరిధి ఓసీపీ-2లో మంగళవారం ఏర్పాటు చేసిన గేట్‌మీటింగ్‌లో మాట్లాడారు. వేతన సవరణలో ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి క్రియాశీలక పాత్ర పోషించి దేశంలో ఏ ప్రభుత్వ రంగ సంస్థలో లేని విధంగా బొగ్గు సంస్థలో 19 శాతం మినిమమ్ గ్యారెంటీ బెనిఫిట్ సాధించడం జరిగిందన్నారు. రిటైర్డ్ కార్మికుల పెన్షన్, కాంట్రాక్టు కార్మికుల హైపవర్ కమిటీ వేతనాల గురించి చర్చించి స్టాండర్డ్ డైజేషన్ కమిటీలో నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. అండర్‌గ్రౌండ్ అలవేన్స్ 9 నుంచి 11.25 శాతం సాధించుకోవడం జరిగిందన్నారు. గతంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన మాటా ప్రకారం సింగరేణిలో పేరు మార్పు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. అనంతరం ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఐఎన్‌టీయూసీ ఆర్జీ-3 ఉపాధ్యక్షుడు కోట రవీందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉయ్యాల కుమారస్వామి, ధర్మపురి, వికాస్‌కుమార్, అక్బర్‌అలీ, మహేష్‌బాబు, మార్కండేయ, మర్రి ఓదెలు, సత్రం సమ్మయ్య, మంగయ్య, శంకర్, లక్ష్మీనారాయణ, మనోహర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి



వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులు

గోదావరిఖని(రామగుండం): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని డైరెక్టర్లు బలరాం, ఎన్‌వీకే శ్రీనివాస్, జీవీరెడ్డి సూచించారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని గనులు, డిపార్ట్‌మెంట్ అధికారులతో సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలన్నారు. ఉత్సవాల్లో పెద్ద సంఖ్యలో కార్మిక కుటుంబాలు పాల్గొనేలా చూడాలని కోరారు. కాన్ఫరెన్స్‌లో ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్, ఎస్‌ఓటూ జీఎం రామ్మోహన్, ఏరియా ఇంజనీర్ రామ్మూర్తి, ఫైనాన్స్ అధికారి రామకృష్ణ, పర్సనల్ డీజీఎం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు సింగరేణి ప్రోత్సాహం



శిక్షణ పొందిన చిన్నారులతో జీఎం మనోహర్

గోదావరిఖని(రామగుండం): క్రీడాకారులను సింగరేణి యాజమాన్యం ప్రోత్సహిస్తోందని ఆర్జీ-2 జీఎం ఎ.మనోహర్ పేర్కొన్నారు. యైటింక్లయిన్‌కాలనీ అబ్దుల్‌కలాం స్టేడియంలో నెలరోజుల పాటు కొనసాగిన వేసవి క్రీడా శిక్షణ శిబిరం మంగళవారం ముగిసింది. ఈసందర్భంగా జీఎం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అనుభవజ్ఞులైన కోచ్‌లతో ఫుట్‌బాల్, వాలీబాల్, బాస్కెట్‌బాల్ క్రీడల్లో చిన్నారులకు శిక్షణ ఇచ్చి నిష్ణాతులుగా తీర్చిదిద్దామని పేర్కొన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కీలకమని, క్రీడలు ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. క్రీడా నైపుణ్యంతో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. శిక్షణ పొందిన విద్యార్థులకు టీషర్టులు అందజేశారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్, డీజీఎం పర్సనల్ రాజేంద్రప్రసాద్, సీనియర్ సెక్యూరిటీ అధికారి పీవీ రమణ, డీవైపీఎం వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం



కేక్ కట్ చేస్తున్న లక్ష్మారెడ్డి

జ్యోతినగర్(రామగుండం): సీఐటీయూ (సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్) 53వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి సెంటర్‌లో ఏరియా కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి, ప్లాంట్ గేట్ వద్ద యూనియన్ ఉపాధ్యక్షుడు కాదాశి మల్లేష్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నాంసాని శంకర్ పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా కార్మికవర్గం పోరాడాలని పిలుపునిచ్చారు. జిల్లా కోశాధికారి రామాచారి, రవీందర్, షమీం, శ్రీనివాస్‌రెడ్డి, నారాయణరెడ్డి, కనకయ్య, రవి, రాజయ్య, భూమేష్ పాల్గొన్నారు. అలాగే రామగుండం కార్పొరేషన్ రెండో డివిజన్ ఇందిరమ్మకాలనీ ఇళ్ల స్థలాల పోరాట కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో రామాచారి, ఎస్.బిక్షపతి, గీట్ల లక్ష్మారెడ్డి, రమక్క, సంపత్, భాగ్య, సుజాత, కై లాస్, సాంబయ్య, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

ఆర్జీ-2 ఏరియాలో..

యైటింక్లయిన్‌కాలనీ(రామగుండం):ఆర్జీ-2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీలోని సీఐటీయూ కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డివిజన్ కార్యదర్శి ఉల్లిమొగిలి నాయకులతో కలిసి జెండా ఎగరవేశారు. సాంబరాజు, రాజన్న, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

పండుగలా నిర్వహించాలి

గోదావరిఖని(రామగుండం): దశాబ్ది వేడుకలను కార్మిక వాడల్లో పండువగా నిర్వహించాలని ఆర్జీ-2 జీఎం ఎ.మనోహర్ సూచించారు. మంగళవారం సింగరేణి డైరెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అనంతరం మాట్లాడారు. ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్‌మెంట్లను మామిడి తోరణాలు, అరటి చెట్లతో అలంకరించాలన్నారు. తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ అమరవీరుల స్మారక చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడానికి ఏర్పాట్లు చేయాలన్నారు. డీజీఎం పర్సనల్ జి.రాజేంద్రప్రసాద్, పర్సనల్ మేనేజర్ అనిల్‌కుమార్, డీవైపీఎం వంశీధర్ తదితరులు పాల్గొన్నారు.